నమస్తే తెలంగాణ
హైదరాబాద్
హైదరాబాద్- మేడ్చల్
I హైదరాబాద్, శుక్రవారం 27 డిసెంబర్ 2024 HYDERABAD

## నగరవాసుల చూపు ఈవీ వైపు

సిటీబ్యూరో: నగరంలో ఈవీ వాహనాల విని యోగం పెరుగుతున్నది. ఈవీ వాహనాల రోడ్డు ట్యాక్సీతో పాటు రిజిస్ట్రేషన్ ఫీజును రవాణా శాఖ పూర్తిగా మినహాయించిన విషయం తెలిసిందే. దీంతో ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోళ్లు పెరుగుతు న్నట్టు రవాణా శాఖ అధికారులు చెబుతున్నారు. ముఖ్యంగా పెట్రోల్, డీజిల్ ధరలు అధికంగా ఉండ టంతో నగరవాసుల చూపు ఈవీ వాహనాలపైకి మళ్లింది. మరోవైపు వాహన కాలుష్యం కూడా పెరు గుతుండటంతో అధికారులు ఈవీల కొనుగోళ్లకు అవగాహన కల్పిస్తున్నారు. 2021 నుంచి ఇప్పటి వరకు 1.70 లక్షల ఈవీ వాహనాలు కొనుగోలు అయినట్టు అధికారులు వెల్లడించారు. గత ఏడాదితో పోలిస్తే 45 శాతం కొనుగోలు పెరిగాయని చెప్పారు. కాగా, అత్యధికంగా ఈవీల్లో ద్విచక్రవాహనాలు, కార్లు కొనుగోళ్లవుతున్నాయని పేర్కొన్నారు.హైదరా బాద్‌లో అన్ని రకాల వాహనాలు సుమారు 80ల క్షల వరకు ఉన్నాయి. దీంతో పాటు హైదరాబాద్‌లో కొత్త ఆటోలపై నిషేధం ఉన్న దృష్ట్యా అందరూ ఈవీ ఆటోలపై మొగ్గు చూపుతున్నారు. ఇప్పటి వరకు పాత ఆటోలను స్క్రాప్ చేసి వాటి స్థానంలో కొత్త ఈవీ ఆటోలను కొనుగోలు చేస్తున్నారు. కాగా, త్వరలో కొత్త ఆటోలకు సైతం పర్మిట్లు అధికారులు ఇవ్వనున్నట్టు సమాచారం.



కవాడిగూడలో రహదారిపై తొలగించని వ్యర్థాలు



## ఆగని వర్షం.. ఇడువని ఇగం

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం, ఆవర్తన ప్రభావంతో గత రెండు రోజులుగా గ్రేటర్‌లో చిరుజల్లులు కురుస్తున్నాయి. వర్షానికి తోడు గురువారం ఉదయం నుంచే నగర వాతావరణం పూర్తి చల్లగా మారిపోవడంతో గ్రేటర్ గజగజ వణికిపోయింది. మధ్యాహ్నం, సాయంత్రం వేళ లో గ్రేటర్‌లోని పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు జల్లులు కురిశాయి. రాత్రి 10గంటల వరకు కుత్బుల్లాపూర్‌లో అత్యధికంగా 2.0సెం.మీలు, షేక్‌పేట, జూబ్లీహిల్స్‌లో 1.0సెం.మీల చొప్పన వర్షపాతం నమోదైనట్లు టీజీడీపీఎస్ అధికారులు వెల్లడించారు. కాగా ఆవర్తనం ప్రభావంతో రాగల మరో రెండు రోజులు గ్రేటర్‌లో అక్కడక్కడ తేలికపాటి జల్లులు కురిసే అవకాశమున్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు. కాగా, గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు నగరంలో గరిష్ఠం 25.0, కనిష్టం 20.2డిగ్రీలు, గాలిలో తేమ 93శాతంగా నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.

- సిటీబ్యూరో, డిసెంబర్ 26 (నమస్తే తెలంగాణ)

## ఈ-చలాన్లపై ఎలాంటి డిస్కౌంట్స్ లేవు

### తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తే చట్టరీత్యా చర్యలు


### నగర ట్రాఫిక్ అదనపు సీపీ విశ్వప్రసాద్




సిటీబ్యూరో, డిసెంబర్ 26 (నమస్తే తెలంగాణ): పెండింగ్‌లో ఉన్న ట్రాఫిక్ ఈ-చలాన్లపై ఎలాంటి డిస్కౌంట్లు లేవని నగర అదనపు సీపీ(ట్రాఫిక్) విశ్వప్రసాద్ స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న ట్రాఫిక్ ఈ-చలాన్లపై డిస్కౌంట్ ఇస్తున్నట్లు సోషల్ మీడియాతో పాటు పలు ఇతర ఆన్‌లైన్ ప్లాట్‌ఫార్మ్‌లలో తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని అదనపు సీపీ వివరించారు. పెండింగ్‌లో ఉన్న ఈ-చలాన్లపై తెలంగాణ పోలీసు శాఖ ఎలాంటి డిస్కౌంట్లు ప్రకటించలేదని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు సమాచారాన్ని ప్రజలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. అంతే కాకుండా ఆన్‌లైన్ ప్లాట్‌ఫార్మ్‌లలో వచ్చే సమాచారం సరైనదో కాదో నిర్ధారణ చేసుకోకుండా దానిని వాట్సాప్ గ్రూపుల్లో, ఇతర సోషల్ మీడియా మాధ్యమాల్లో సర్క్యులేట్ చేయడం నేరమని, తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏదైన సమాచారాన్ని తెలుసుకోవాలన్నా లేక నిజ నిర్ధారణ చేసుకోవాలన్నా పోలీసు శాఖ అధికారిక వెబ్‌సైట్ https://echallan.tspolice.gov.in/publicview/ను చూడాలని లేదా 040-27852772, 27852721 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## జియో ట్యాగింగ్‌లో నిర్లక్ష్యం

### మేడ్చల్ జిల్లాలో ముందుకు సాగని దేవాలయ భూముల జియో ట్యాగింగ్ ప్రక్రియ



మేడ్చల్, డిసెంబర్26(నమస్తే తెలంగాణ): దేవాలయ భూములకు జియో ట్యాగింగ్‌లో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారు. గత బీఆర్ఎస్ సర్కారు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో దేవాలయ ప్రభుత్వ భూములను గుర్తించి కబ్జాలకు గురి కాకుండా ప్రత్యేక చర్యలు తీసు కున్నది. దేవాదాయ భూముల వివ రాలను వెబ్‌సైట్‌లో నమోదు చేసి.. వాటిని జీపీఎస్‌కు అనుసంధించా లని నిర్ణయించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జియో ట్యాగింగ్‌పై దృష్టి సారించక పోవడంతో ప్రక్రియ ముందుకు సాగడం లేదు. రెవెన్యూ, దేవా దాయ, సర్వే అధికారుల మధ్య సమన్వయం లేకపోవడం మూలంగానే జియో ట్యాగింగ్ ప్రక్రియ జరగడం లేదని తెలుస్తున్నది. మేడ్చ ల్-మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా 3,960 ఎక రాల దేవాదాయశాఖకు చెందిన భూములు ఉన్నట్లు రికార్డుల్లో ఉంది.

### కబ్జాలను నివారించవచ్చు..

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా గుర్తించిన దేవాదాయశాఖకు చెందిన భూము లకు జియో ట్యాగింగ్ చేస్తే కబ్జాలను నివా రించే అవకాశం ఉంటుంది. ఇప్పటికే మేడ్చ ల్-మల్కాజిగిరి జిల్లాలో అనేకం కబ్జాలకు గురైన నేపథ్యంలో మిగతా భూములు ఆక్రమణలకు గురికాకుండా ఉండేలా చూడా లని ప్రజలు కోరుతున్నారు. దేవాదాయ భూములకు ఫిన్సింగ్‌లను ఏర్పాటు చేసే విధంగా చూడాలని ప్రజల నుంచి అధికారు లకు అనేక ఫిర్యాదులు వస్తున్నా.. జియో ట్యాగింగ్ చేసేందుకు అధికారులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నరన్న విమర్శలొస్తున్నాయి.

### త్రీసభ్య కమిటీ నియామకం..

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా దేవరయాం జల్‌లో దేవాదాయశాఖ భూములు ఇప్పటికే కబ్జాల్లో ఉన్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీనియర్ ఐఏఎస్ అధికారి రఘునందన్‌రావు నేతృత్వంలో 2021 సంవ త్సరం మేలో త్రీ సభ్య కమిటీని నియ మించారు. ఈ కమిటీ దేవరయాంజల్‌లో పర్యటించి అప్పటికే దేవరయాంజల్‌ని దేవా దాఖశాఖ భూముల్లో నిర్మించిన గోదాంలు, వాణిజ్య నిర్మాణాలు, ఫంక్షన్‌హాళ్లు, రిసా ర్టులు ఉన్న సర్వే నంబర్లని దేవాదాయశాఖకు చెందిన భూములగానే త్రీసభ్య కమిటీ నిర్ధారించింది. దేవరయాంజల్‌లో 1,350 ఎకరాలు దేవాదాయశాఖకు చెందినవేనని నివేదిక ఇచ్చింది. కమిటీ నివేదిక ప్రకారం.. 1,350 ఎకరాల దేవాదాయశాఖ భూమి అని తేలింది. అయితే కబ్జాల్లో ఉండి నిర్మా ణాలు చేసుకున్న వారు ఎలాంటి ఆస్తిప న్నులు చెల్లించకపోగా వారు నిర్మించుకున్న వాటిలో కోట్లలో అద్దెలు వసూళ్లు చేస్తుకుం టున్నట్లు ఆరోపణలున్నాయి. దేవాదాయ భూముల్లో నిర్మించిన వాటిని తొలగించి దేవాదాయ భూములను స్వాధీనం చేసుకో వాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అంతేకాకుండా ప్రభుత్వ భూములకు త్వరగా జియో ట్యాగింగ్ చేసి దేవాదాయ భూములను రక్షించాలని కోరుతున్నారు.

# ప్రజా పాలనంటే ఇదేనా?

## ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్టు..భగ్గుమన్న బీఆర్ఎస్ శ్రేణులు

### పోలీసుల తీరుపై న్యాయస్థానం ఆగ్రహం.. సొంత పూచీకత్తుపై విడుదల

### కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటానన్న ఎర్రోళ్ల శ్రీనివాస్

మారేడ్‌పల్లి/నాంపల్లి క్రిమినల్ కోర్టులు, డిసెంబర్ 26: ఎస్సీ, ఎస్టీ కమిష నర్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను బంజారాహిల్స్ పోలీసులు గురువారం నాటకీయ పరిణామంలో అరెస్టు చేశారు. తెల్లవారుజామున 5గంటలకే మారే డుపల్లిలోని శ్రీనివాస్ నివాసానికి చేరకున్న పోలీసులు తొలుత నోటీసులు ఇచ్చేందుకు వచ్చామని చెప్పి, చివరి నిమిషంలో అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించ డంతో బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నారు. పోలీసుల విధులకు ఆటంకం కలిగిం చారనే ఆరోపణలపై బంజారాహిల్స్ ఠాణాలో నమోదైన కేసులో ఎర్రోళ్లను అరెస్టు చేస్తున్నట్లు లీగల్‌టీమ్‌కు పోలీసులు చివరి నిమిషంలో చెప్పారు. దీంతో అప్పటికే అక్కడకు పెద్ద సంఖ్యలో చేరుకున్న బీఆర్ఎస్ నాయకులు, అభిమా నులు దొంగల రాజ్యం,దోపిడీ రాజ్యం...అంటూ ప్రభుత్వానికి, పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. శ్రీనివాస్‌ను తరలిస్తున్న పోలీసు వాహనా లను అడ్డుకోవడంతో పోలీసులు, బీఆర్ఎస్ నాయకులకు మధ్యం వాగ్వివాదం జరిగింది. ఒక దశలో ఇరువురి మధ్య తోపులాట జరగడంతో స్థానికంగా ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. దీంతో పోలీసులు నిరసనకారులను అడ్డు తొలగించి శ్రీని వాస్‌ను అక్కడి నుంచి తరలించారు.

### న్యాయస్థానం ఆగ్రహం

14 ఏండ్ల కిందట తెలంగాణ ఉద్యమ సమయంలో నమోదైన కేసుల్ని రిమాండ్ రిపోర్టులో పేర్కొనడమేంటని, ఆ కేసుల ద్వారా రెగ్యులర్ అఫెండర్‌గా ఎలా నిర్ధారిస్తారని 3వ అదనపు చీఫ్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఏ.కుమారస్వామి పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 35(3) బీఎన్ఎస్ఎస్ కింద నోటీ సులు తీసుకునేందుకు నిందితుడు నిరాకరించాడని, తమ పోన్లకు సమాధాన మివ్వలేదనే విషయాల్ని రిమాండ్ రిపోర్టులో ఎక్కడా పొందపర్చలేదని మాస బ్ట్యాంక్ ఇన్‌స్పెక్టర్ పరుశరామ్‌పై మెజిస్ట్రేట్ మండిపడ్డారు. ఎర్రోళ్ల శ్రీనివాస్ తరుపు న్యాయవాది కిరణ్‌కుమార్ సుమారు అరగంటపాటు కోర్టుకు వాద నలు వినిపించారు. వాట్సాప్ ద్వారా లేదా, ఇంటికిగానీ 35(3) నోటీసుల్ని పంపించకుండా గురువారం తెల్లవారు జామున పోలీసులు ఇంటికెళ్లి బలవం తంగా అరెస్టు చేయడం చట్టవిరుద్ధమని, లలితాకుమారీ తీర్పు ప్రకారం..ఎలాంటి కారణం లేకుండా నిందితుడిని అరెస్టు చేయకూడదని, ఈ కేసులోనూ ప్రధాన ముద్దాయిని సొంత పూచీ కత్తుపై విడుదల చేస్తూ కోర్టు ఉత్త ర్వులు జారీ చేసిందని న్యాయవాది కోర్టుకు వివరించారు.

### సొంత పూచికత్తుపై విడుదల

న్యాయవాది వాదనలతో ఏకీభవిం చిన కోర్టు రూ.5వేల చొప్పున రెండు సొంత పూచీకత్తులను కోర్టుకు సమర్పిం చాలని ఆదేశించింది. న్యాయస్థానం ఆదేశాల మేరకు ఎర్రోళ్ల శ్రీనివాస్ రెండు రూ.5వేల సొంత పూచీకత్తులను న్యాయస్థానానికి సమర్పించారు. అనం తరం కోర్టు నుంచే నేరుగా విడుదల య్యారు. ఈ సందర్భంగా న్యాయవాది మాట్లాడుతూ మన్నే గోవర్ధన్‌రెడ్డితో పాటు ఇతరులను పరారీలో ఉన్నట్లు పేర్కొంటూ.. పోలీసులు నోటీసులు జారీ చేయలేదన్నారు. సమాజంలో ఉన్నత స్థాయి కలిగిన వ్యక్తిపై ప్రభుత్వం కక్షసాధింపు చర్యలో భాగంగా కావాలని పోలీ సులు అరెస్టు చేశారన్నారు. తెలంగాణ ఉద్యమంలో నమోదైన కేసులన్నీ ఎత్తివే యడం జరిగాయని, వాటిని రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారన్నారు. తన ఫోన్‌ను ట్యాపింగ్ చేస్తున్నారని, ఫోన్‌ట్యాపింగ్ చేసేవారిపై చర్యలు తీసుకోవా లని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి బంజారాహిల్స్ పోలీసులను ఆశ్రయించారని, అయితే ఫిర్యాదు చేయడానికి వచ్చిన బాధితుడిపైనే విధులకు ఆటంకం కలిగించారని పోలీసులు తప్పుడు కేసును నమోదు చేశారన్నారు. ఇన్‌స్పెక్టర్ కేఎం. రాఘ వేంద్ర ఫిర్యాదు మేరకు 126 (2), 127(20, 132, 224, 333, 351(3), 191(2), రెడ్‌విత్ 190, 3(5) బీఎన్ఎస్ సెక్షన్లన్నీ కూడా ఏడేండ్లలోపు శిక్షలు న్నవేనని న్యాయవాది వివరించారు. ఏడేండ్లలోపు శిక్షలు కలిగిన సెక్షన్ల కింద నమోదైన కేసుల్లో 35(3) కింద నోటీసులు జారీ చేయాల్సి ఉంటుందన్నారు.


ఎస్సీ, ఎస్టీ కమిషనర్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అరెస్టు చేసి...వాహనంలో తీసుకెళ్తున్న పోలీసులు

### అరెస్టులకు భయపడేది లేదు : ఎర్రోళ్ల శ్రీనివాస్..

ఈ సందర్భంగా ఎర్రోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, ఎన్ని సార్లు అరెస్టులు చేసినా..కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటా మని, అరెస్టులకు భయపడేది లేదన్నారు. ఇది ప్రజా పాలన కాదు, దుర్మార్గ మైన పాలన అని, ఈ పాలనలో కనీసం మాట్లాడే స్వేచ్ఛ కూడా లేదన్నారు.

### ప్రశ్నిస్తే కేసులా?

హామీల అమలు అడిగితే అరెస్టులు.. ప్రశ్నిస్తే కేసులు.. నిలదీస్తే బెదిరింపులు కాంగ్రెస్ సర్కార్ పాలనలో చూస్తున్నాం. కావాలనే సెలవు రోజుల్లో బీఆర్ఎస్ నేత లను అరెస్ట్ చేస్తూ సీఎం నియంతలా వ్యవహరిస్తున్నా రు.. హోం మంత్రిగా శాంతి భద్రతల నిర్వహణలో విఫ లమైన రేవంత్ రెడ్డి, పాలనపై దృష్టి పెట్టకుండా బీఆర్ ఎస్ కార్యకర్తలను వేధించడంపైనే దృష్టి సారించారు. వేలాది మంది దళిత గిరిజన ప్రజలకు కమిషన్ ద్వారా న్యాయం చేసిన వ్యక్తికి మీరిచ్చే మర్యాద ఇదేనా?. బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మీద పెట్టిన కేసు అక్రమం అనుకుంటే, ఆయనకు తోడుగా రక్షణగా వెళ్లిన ఎర్రోళ్ల శ్రీనివాస్‌పై అక్రమ కేసు పెట్టి అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసం. తెలం గాణ పోలీసులకు నిజంగా చట్టం మీద గౌరవం ఉంటే ముందు కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సాయిరెడ్డి ఆత్మహత్య కేసులో రేవంత్ బ్రదర్స్‌ను అరెస్టు చేయాలి.



- గజ్జెల నాగేశ్, రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్

### ప్రజాస్వామిక వాదులు ఖండించాలి..

ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండి స్తున్నా. ప్రజా పాలనలో అర్ధరాత్రి, అపరాత్రి, తెల్లవారకముందే అరెస్టులు చేయడం ఏంది. ప్రశ్నించే గొంతుకలను అరెస్టు చేయడమే ప్రజా పాల నా. ప్రజాస్వామ్య పద్ధతిలో వ్యవహరించడం ఈ ప్రభు త్వంలో లేనట్టు కనిపిస్తుంది.నిజంగా నేరం చేసి ఉంటే ముందుగా నోటీసులు ఇవ్వండి. అరెస్టు చేయాలంటే అరెస్టు వారెంట్ చూపించండి. ఇవేమి లేకుండా ఉగ్రవాది లెక్క తెల్ల వారకముందే ఇంటికి వచ్చి పట్టుకెళ్లడం ఇదెక్కడి ప్రజా స్వామ్యం.. ప్రజాస్వామికవాదులందరూ ఖండించాల్సిన అవసరముంది. ఇచ్చిన హామీలు అమలు చేస్తలేరని ప్రజల పక్షాన నిలబడితే అరెస్టులు చేయడం ప్రజా పాలనలో కామన్ అయిపోయింది.అన్యాయాలు, అక్రమాలు, దోపి డీలు, బ్లాక్‌మెయిల్ దందాలు రాష్ట్రంలో మాములైపోయాయి.



-మన్నె క్రిశాంక్, బీఆర్ఎస్ సీనియర్ నేత, రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్

### నోటీసులు ఇవ్వకుండా.. అరెస్టు చేస్తారా..

ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్టును ఖండిస్తున్నా. నోటీసులు ఇవ్వకుండా ఇంట్లోకి ప్రవేశించి అరెస్టు చేయడం చట్టాన్ని చేతిలోకి తీసుకోవడమే అవుతుంది.రేవంత్ సర్కార్ అక్రమ కేసులను పెట్టి ప్రశ్నించే గొంతుక లను నొక్కాలనుకోవడం మూర్ఖత్వమే అవు తుంది.



- ఉపేంద్ర, బీసీ కమిషన్ మాజీ సభ్యుడు

